www.nagaranijam.com PRGI/RNI NO: APTEL/2013/54450




# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NNTV TELANGANA నగర నిజం

సంపుటి : 13 | సంచిక :365 | ఉమ్మడి రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 24 మంగళవారం, మార్చి 2026 | పేజీలు : 4+ | ₹ 3

Volume : 13 | Issue : 365 | Rangareddy | Editor : Yela.Purushotham | 24 Tuesday , MARCH 2026 | Pages : 4 + | Price : 3/-

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

# ప్రజా సమస్యల పరిష్కారానికై..

# కదిలిన ఎర్ర సైన్యం

## పాదయాత్రకు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన అశేష జనవాహిని





- ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యల పరిష్కారమే ముఖ్యం
- రామోజీ ఫిలింసిటీలో పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
- కప్పపహాడ్ లో 98 ఎకరాల భూమిని పేదలకు పంచాలి
- ఫార్మాసిటీ రైతులకు ప్రభుత్వమే న్యాయం చేయాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ
- ఇబ్రహీంపట్నం నుండి కలెక్టరేట్ వరకు సాగిన పాదయాత్ర
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి వినతి పత్రం అందజేత

**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం ) :** ప్రజా సమస్యలపై సీపీఐ(ఎం) సమరశంఖం పూరించింది. ఇండ్లు, ఇండ్ల స్థలాలు, భూ సమస్యలు, ఉపాధి హామీ పథకం, రోడ్ల సమస్యలు, తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ పాదయాత్రకు సీపీఐ(ఎం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ముఖ్య అతిథిగా హాజరై పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర జిల్లా కలెక్టరేట్ వరకు కొనసాగింది. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ... రామోజీ ఫిలింసిటీలో 640 మంది పేదలకు ఇంటి స్థలాలు ఇవ్వాలన్నారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాల భినామి భూమిని 200 మంది సాగు చేసుకుంటున్నారని, వారి పేర్లను రెవెన్యూ రికార్డులలో ఎక్కించాలన్నారు. హాఫీజ్ పూర్ భూములను నిషేధిత జాబితా నుండి తొలగించాలన్నారు. ఉప్పరిగూడ సర్వే నెంబర్ 1103 నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు పట్టాలు ఇవ్వాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో భూదాన్, సీలింగ్ భూములను పేదలకు పంచాలన్నారు. మహేశ్వరం మండలం రావిరాల ఫ్యాబ్ సిటీలో రైతులకు వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో 182 మందికి 162 ఎకరాల భూమిని అటవీ హక్కుల చట్టం ప్రకారం పాస్ భుక్కులు ఇవ్వాలన్నారు. శివన్నగూడెం ప్రాజెక్టు నుండి జిల్లాకు సాగునీటి అందించాలన్నారు. బాండెడ్, లేబర్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. మంచాల మండలం లింగంపల్లి గేటు వద్ద ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు 96 మందికి లిస్టులో పేరు ఉన్న వారందరికీ ఇవ్వాలన్నారు. యాచారం మండలం సింగారం రెవెన్యూ పరిధిలోని 1400 ఎకరాల భూమిని పట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. 800 మంది రైతుల భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించి రైతులకు హక్కులు కలిపించాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు రైతుల పట్టా భూములు తీసుకోవద్దని హెచ్చరించారు. కోహెడలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు జిల్లా వ్యాప్తంగా ఇండ్లు, ఇండ్ల స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు భూపాల్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.సామెల్, డి.జగదీష్, ఏ.నర్సింహా, దుబ్బాక రామచందర్, భాస్కర్, కందుకూరి జగన్, చంద్రమోహన్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, పి.అంజయ్య, రావుల జంగయ్య, అలంపల్లి నర్సింహా, దయ్యాల కిషన్, శ్యామ్ సుందర్, బుగ్గరాములు, నర్సిరెడ్డి, పి.జగన్, ఐద్వా నాయకురాలు మస్కు అరుణ, సుమలత, నాయకులు ఎల్లేష్, ప్రకాష్ కారత్, శంకర్, జంగయ్య, తరంగ్, తదితరులు పాల్గొన్నారు.

### కామ్రేడ్ భగత్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళి

ఇబ్రహీంపట్నంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పాదయాత్రలో భాగంగా భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఆయన యొక్క చిత్రపటానికి సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పూలమాల వేసి నివాళులు అర్పించారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను ఉదృతం చేయాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తి, త్యాగం, తెగువ ఎంతో గొప్పదని కొనియాడారు. భగత్ సింగ్ ఆశయ సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకులు భూపాల్, జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్, డి.జగదీష్, దుబ్బాక రామచందర్, కందుకూరి జగన్, ఏ.నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.





## భగత్ సింగ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు

**అలంపల్లి జంగయ్య**

**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం ) :** భగత్ సింగ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యవర్గ సభ్యులు అలంపల్లి జంగయ్య అన్నారు. సోమవారం యాచారం మండల కేంద్రంలో కామ్రేడ్ భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా ఆయన యొక్క చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మించాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు కావాలి జగన్, యాచారం సీపీఎం శాఖ కార్యదర్శి యాదగిరి, సీపీఎం నాయకులు మొగులయ్య, రత్నాకర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మంమీడియా మిత్రుల అందరి ది ఖమ్మంప్రెస్ క్లబ్ ఎవరి సొత్తు కాదు



**ఖమ్మం: ( నగర నిజం బ్యూరో) మార్చి 23:** మీడియాలో పనిచేసే ప్రతి ఒక్కరిది ఎవరైనా నాది ,నేనే, రాజు అనే అలాంటివారికి పుట్టగతులు ఉండవు. గుర్తుపెట్టుకోండి సోషల్ సర్వీస్ చేయటానికి వచ్చాము మనమందరం , మన ఇష్టం మన ఇంటి దగ్గర, సొసైటీలో కాదు. మన మంచి నలుగురికి ఉపయోగపడాలి, అంతేకానీ తాటి చెట్టు ఎక్కాను అనుకుంటే వాని తల తన్నేవాడు వస్తాడు ఇది సత్యం. ఖమ్మం జిల్లా ఉమ్మడి బ్యూరో సిహెచ్ భాగ్యరాజు

## పార్టీలో అవమానాలు భరించలేకపోతున్నా

- 30వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన
- మీడియా సాక్షిగా తన గోడు వెళ్లబోసుకున్న బాధితురాలు



**ఖమ్మం: ( నగర నిజం బ్యూరో )మార్చి 23,** ఖమ్మం : పార్టీ కోసం దశాబ్దాలుగా పనిచేస్తున్న తనను ఒక మహిళనని చూడకుండా కించపరుస్తున్నారని , రాజకీయాలెందుకంటూ అవమానకరంగా మాట్లాడుతున్నారని 30వ డివిజన్ మహిళా కాంగ్రెస్ కార్యకర్త చట్టు మంగ ఆవేదన వ్యక్తం చేశారు . సోమవారం ఖమ్మం పంపింగ్ వెల్ రోడ్డులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె తనపై జరుగుతున్న వేధింపులను వివరించారు . ఈ నెల 21వ తేదీన డివిజన్ పరిధిలో బూత్ లెవల్ కమిటీ సమావేశం జరిగింది . ఆ సమయంలో పార్టీకి చెందిన బొమ్మ ఉదయ్ అనే వ్యక్తి తనను ఉద్దేశించి "నీకు రాజకీయాలతో పనేంటి ? ఇంట్లో ఉండి పిల్లల్ని చూసుకోవాలి కదా" అంటూ అసభ్యంగా మాట్లాడారని ఆమె ఆరోపించారు . గతంలోనూ నాలుగైదు సార్లు ఇలాగే కించపరిచారని , ఈ విషయాన్ని పెద్దల దృష్టికి తీసుకెళ్లినా సదరు వ్యక్తి తీరులో మార్పు రాలేదని పేర్కొన్నారు . "నేను నిన్నగాక మొన్న రాజకీయాల్లోకి రాలేదు . 1997 నుంచి గాంధీనగర్ ప్రాంతంలో పార్టీ బలోపేతం కోసం ఒక కార్యకర్తగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాను . తుమ్మల నాగేశ్వరరావు , పొంగులేటి శ్రీనివాసరెడ్డికి నా పనితీరు తెలుసు . ఎప్పుడూ పదవుల కోసం ఆరాటపడలేదు . రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుంటే , క్షేత్రస్థాయిలో ఇలాంటి అణచివేత చర్యలు బాధాకరం" అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు . మహిళా కార్యకర్తలకు గౌరవం దక్కాలని , తనను దూషించిన వ్యక్తిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .

## తెలంగాణకు బ్లూప్రింట్ సిద్ధమైంది

- ఇక హైదరాబాద్ రూపురేఖలు పూర్తిగా మారబోతున్నాయి

**హైదరాబాద్, నగరనిజం:** తెలంగాణ రాష్ట్రానికి బ్లూ ప్రింట్ సిద్ధ మైందని, రాష్ట్ర రాజధాని హైదరా బాద్ రూపు రేఖలు మరబోతున్నా యని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ నుముల రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అసెంబ్లీలో సోమవారం ఆయన కీలక ప్రక టనలు చేశారు. ఇది సాధారణ అభి వృద్ధి కాదు, "ఫ్యూచర్ సిటీ విజ న్"లా కనిపిస్తోందని, "క్యూర్, ప్యూర్, రేర్" మోడ ల్‌తో కాలుష్య రహిత హైదరాబాద్ నిర్మాణానికి ప్ర భుత్వం పెద్ద ప్లాన్ వేసిందని ప్రక టించారు. నగరంలో ఉన్న కాలు ష్యకారక పరిశ్రమలను బయటకు తరలించి ఆ భూ ములను మల్టీ-జోన్ హబ్‌లుగా మార్చే ఆలో చనలో ఉంద న్నారు. ఇప్పటికే ఉ న్న మెట్రో సరిపోదని భావించిన ప్ర భు త్వశీ రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేర విస్తరణకు సిద్ధ మైందన్నారు. ముఖ్యంగా ఎయిర్ పోర్ట్‌కు మెట్రో కనె క్టివిటీ ఇవ్వడం ప్రాధాన్యతగా తీసుకుంది. గతంలో Larsen Ê Toubro సహకరించ లేదని సీఎం ప్రశ్నించగా ఇప్పుడు ప్రభుత్వం స్వయంగా ముందుకు వచ్చి రూ.15 వేల కోట్లతో మెట్రో ను స్వాధీనం చేసుకుందని గుర్తు చేశారు.

### సిగ్నల్ లేని హైదరాబాద్

పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీ హి ల్స్‌లలో ఇప్పటికే ఎలి వేటెడ్ కారి డార్లు నిర్మాణంలో ఉండగా త్వరలో నగర మం తా "సిగ్నల్ ఫ్రీ ట్రా ఫి క్" లక్ష్యంగా ముందుకు వెళ్తోందని చె ప్పారు. జూన్-జూలైలోపే కీలక ఎలివేటెడ్ కారిడార్లు పూర్త వుతాయని ప్రభుత్వం తరపున ఆయన స్పష్టం చేశారు.ఢిల్లీ మాదిరిగా కా లుష్య నగరంగా మారకుండా ముందుగానే "హిల్ట్ పాలసీ" తీసుకువ చ్చిన ప్రభుత్వశీ ఆక్రమణలు తొల గించడం, ఫుట్‌పాత్‌లను స్వేచ్ఛగా మార్చడం వంటి నిర్ణ యాలు తీసు కోబోతోందన్నారు. చిన్న వ్యాపారులకు ఇ బ్బంది ఉన్నా నగర భద్రత, ట్రాఫిక్ కోసం కఠిన చర్యలు త ప్పవని సీఎం తెలిపారు.

### మూసీ రివర్ కొత్త జీవం

కాలుష్యంతో నలుగుతున్న మూసీ నదిని పూర్తిగా మార్చేం దుకు భారీ ప్రణాళిక సిద్ధమైంది. వీబంఱ =అజవతీ ప్రక్షాళనతో పాటు రివర్‌ఫ్రంట్ డెవ లప్‌మెంట్ చేయడం ద్వారా హైద రాబాద్‌కు కొత్త టూరిజం, జీవన ప్ర మాణాలు తీసుకురా వాలని లక్ష్యం గా పెట్టుకున్నట్లు ప్రకటించారు.

## ప్రజావాణిలో 49 దరఖాస్తులు స్వీకరణ



**నగర నిజం సంగారెడ్డి, మార్చి 23 :** ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి లో అందిన ప్రతి దరఖాస్తును పెండింగ్‌లో ఉంచకుండా వేగవంతంగా పరిష్కరించాల్సిందిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, సబ్ కలెక్టర్ ఉమా హారతి కలిసి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ శాఖలకు సంబంధించిన 49 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి వినతిని ప్రాధాన్యతతో పరిగణించి సంబంధిత శాఖ అధికారులు నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంతో సేవలు అందించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు వినిపించే ప్రజావాణి కార్యక్రమానికి విశేష స్పందన లభించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## యువతకు భగత్ సింగ్ స్ఫూర్తి కావాలి

- ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి




**నగర నిజంసంగారెడ్డి, మార్చి 23:** దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన మహనీయుడు షహీద్ భగత్ సింగ్ ఆశయాలను నేటి యువత అందిపుచ్చుకోవాలని ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర పిలుపునిచ్చారు. భగత్ సింగ్ వర్ధంతిని పురస్కరించుకుని సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి ఫోరమ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. ఆంగ్లేయుల నిరంకుశ పాలనపై విప్లవ పోరాటం చేసిన భగత్ సింగ్ ధైర్యసాహసాలు చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు మరియు వివక్షపై పోరాడటమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. యువత కేవలం వ్యక్తిగత ఎదుగుదలే కాకుండా, సామాజిక బాధ్యతతో అన్యాయాన్ని ఎదిరించే గుణాన్ని అలవరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహ కార్యదర్శి గడ్డం పాండురంగం, సభ్యులు శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 25న శంషాబాద్ వద్ద ఉచిత మజ్జిగ కేంద్రం ప్రారంభం



- కందకట్ల సిద్ధురెడ్డి
- తృప్తిగా తాగండి.... వెలకట్టలేని ఆశీస్సులు ఇవ్వండి అంటూ వేసవికాలంలో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని కొనసాగిస్తున్న సిద్దు రెడ్డి







**రాజేంద్రనగర్, మార్చి 23 (నగరనిజం ప్రతినిధి):** వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పెట్టుకొని శంషాబాద్ సర్కిల్ పరిధిలోని ఆర్టీసీ చౌరస్తా వద్ద ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్ధురెడ్డి ప్రకటించారు. రండి తృప్తిగా తాగండి.... వెలకట్టలేని మీ ఆశీస్సులు మాకు ఇవ్వండి అనే నినాదంతో ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు సిద్దు రెడ్డి వెల్లడించారు. ప్రతి ఏటా వేసవికాలం లో ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్ధురెడ్డి శంషాబాద్ ఆర్టీసీ చౌరస్తా వద్ద ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. గడిచిన కొన్నేళ్లుగా మజ్జిగ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న సిద్దు రెడ్డి..... ప్రజల ఆశీస్సులు కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఏడు మాదిరిగానే ఈ ఏడాది వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహార్తిని తీర్చడానికి ఉచిత మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారు సిద్దు రెడ్డి. మార్చి 25వ తేదీన ప్రారంభం కానున్న ఉచిత మజ్జిగ కేంద్రం.... వేసవికాలం ముగిసే (మే నెల) వరకు ఉచిత మజ్జిగ కేంద్రం కొనసాగుతుందని సిద్దు రెడ్డి ప్రకటించారు. శంషాబాద్ ప్రజలంతా మజ్జిగ కేంద్రాన్ని సందర్శించి తమ దాహార్తిని తీర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## ప్రపంచ జల మరియు ప్రపంచ వాతావరణ దినోత్సవం వేడుకలు



**రాయికల్, మార్చి 23(నగర నిజం)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అల్లిపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ జల దినోత్సవం (మార్చి 22) మరియు ప్రపంచ వాతావరణ దినోత్సవం (మార్చి 23) వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కిరణ్ గారు నీటి సంరక్షణ గురించి మాట్లాడుతూ వాతావరణ మార్పులు, నీటి సంరక్షణ,వేసవి దృష్ట్యా ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వాడుకోవాలని, భూగర్భ జల మట్టాలను పెంచేందుకు ఇంకుడు గుంతల ప్రాధాన్యతను వివరించారు. వాతావరణ రక్షణ గురించి జీవశాస్త్ర ఉపాధ్యాయులు శ్రీ బొమ్మకంటి రవికుమార్ గారు మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులు, గ్లోబల్ వార్మింగ్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. మొక్కలు నాటడం ద్వారానే పర్యావరణ సమతుల్యత సాధ్యమని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుండే పర్యావరణం పట్ల బాధ్యతగా ఉండాలని, నీటిని వృధా చేయకుండా ఇతరులకు ఆదర్శంగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ సభ్యులు మరియు విద్యార్థులు,ఉపాధ్యాయులు వసంతరావు, రాజశేఖర్, మహేష్, ఆనంద్, రాజన్న, రజిత, మల్లారెడ్డి, శంకరయ్య, కృష్ణ ప్రసాద్, జీవన్ రెడ్డి లు మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



గాంధీభవన్లో అట్టహాసంగా జరిగిన కార్యక్రమం లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన షాద్నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ను సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట్ మాజీ జెడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

రంగారెడ్డి ప్రతినిధి / నగరనిజం

# రాజకీయాలను పక్కన పెట్టండి....హనుమాన్ శోభాయాత్రకు హారతి పట్టండి

- బాబు రమేష్
- హనుమాన్ శోభాయాత్రకు వెల్లువలా తరలి రావాలని మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ పిలుపు
- నిద్రపోతున్న హిందువులను జాగృతం చేస్తున్న బాబు రమేష్
- శంషాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల ఆలయాలకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్న బాబు రమేష్

**రాజేంద్రనగర్, మార్చి 23 (నగరనిజం ప్రతినిధి):** త్వరలో జరగనున్న శ్రీరామ నవమి వేడుకల నేపథ్యంలో ఏప్రిల్ 2వ తేదీన హైదరాబాద్ శివారులోని శంషాబాద్ లో తలపెట్టిన శ్రీ హనుమాన్ శోభాయాత్ర ను దిగ్విజయవంతం చేయడానికి మా శేరావాలి సేవాస మితి అధ్యక్షుడు బాబు రమేష్ నడుం బిగించారు. నిద్ర పోతున్న హిందూ సమాజాన్ని జాగృతం చేస్తూనే హిందూ సమాజాన్ని హనుమాన్ శోభాయాత్రలో భాగస్వాములను చేయడానికి అహర్నిశలు శ్రమిస్తు న్నారు. ఈ మేరకు శంషాబాద్ తో పాటు పరిసర ప్రాంతాల్లోని చారిత్రక ఆలయాలను చుట్టేస్తున్న బాబు రమేష్..... హనుమాన్ శోభాయాత్రకు వెల్లువలా తరలిరావాలని పిలుపునిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా హిందూ సమాజమంతా జై భజరంగబలి అంటూ హనుమాన్ శోభాయాత్రకు హారతి పట్టాలని బాబు రమేష్ విజ్ఞప్తి చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ మా శేరావాలి సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి ఏటా శ్రీరామనవమికి ముందు హనుమాన్ శోభాయాత్రను కన్నుల పండువగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుక ప్రతి ఒక్క హిందువును జాగృతం చేస్తుంది. హనుమాన్ శోభాయాత్ర సందర్భంగా శంషాబాద్ జెండా చౌరస్తా నుండి.... సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు పురవీధులన్నీ కాషాయం జెండాలతో రెపరెపలాడుతుంటాయి. రాజకీయాలకు అతీతంగా ఈ వేడుకలో పాల్గొని ప్రతి ఒక్కరూ జైశ్రీరామ్.... రామ్ లక్ష్మణ్ జానకీ జై బోలో హనుమాన్ కీ అనే నినాదాలతో దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేస్తారు. ఈ సందర్భంగా హిందూ సమాజం నిర్వహించే జై హనుమాన్ నినాదాలతో శంషాబాద్ మారుమోగుతుంది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది శ్రీరామనవమి వేడుకలను పురస్కరించుకొని ఏప్రిల్ 2వ తేదీన శంషాబాద్ లో శ్రీ హనుమాన్ శోభాయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించాలని మా శేరావాలి సేవాసమితి అధ్యక్షుడు బాబు రమేష్ నిర్ణయించారు. హనుమాన్ శోభాయాత్రను దిగ్విజయవంతం చేయడానికి ఆయన నడుం బిగించారు. ఇందుకోసం నిద్రపోతున్న ప్రతి ఒక్క హిందువు గడపను తడుతున్న బాబు రమేష్.... హనుమాన్ శోభాయాత్రకు వెల్లువలా తరలిరావాలని పిలుపునిస్తు న్నారు. ఇందులో భాగంగా బాబు రమేష్ ఆధ్వర్యంలోని మా శేరావాలి సేవా సమితి బృందం.... శంషాబాద్ లోని రుద్ర కాలనీ మైసమ్మ దేవాలయం, మల్లన్న గడ్డలోని మల్లికార్జున స్వామి దేవాలయం, మామిడిపల్లి రోడ్డు లోని శ్రీ ధర్మగిరి సాయిబాబా క్షేత్రం, మామిడిపల్లి లోని ఉమామహేశ్వర స్వామి దేవాలయం, మామిడిపల్లి హనుమాన్ దేవాలయాలను సందర్శించింది. ఏప్రిల్ 2వ తేదీన శంషాబాద్ లో నిర్వహించ తలపెట్టిన హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయాలని ఆయా ఆలయాల వేద పండితులకు, అర్చకులకు బాబు రమేష్ సారధ్యంలోని మా శేరావాలి సేవాసమితి బృందం విజ్ఞప్తి చేసింది. నుదుటన సింధూర తిలకం దిద్దుకుని ప్రతి ఒక్క హిందూ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొని హారతి పట్టాలని బాబు రమేష్ విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు హనుమాన్ శోభాయాత్రను విజయవంతం చేయడానికి బాబు రమేష్ ఇప్పటికే శంషాబాద్ వాసులతో సమీక్ష సమావేశాలు నిర్వహించారు.

### హనుమాన్ శోభాయాత్రకు పోలీసుల గట్టి భద్రతా చర్యలు

హైదరాబాద్ శివారులోని శంషాబాద్ లో తలపెట్టిన హనుమాన్ శోభాయాత్ర నేపథ్యంలో ఏప్రిల్ 2వ తేదీన గట్టి భద్రతా చర్యలు చేపట్టడానికి పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. శంషాబాద్ లోని జండా చౌరస్తా వద్ద నుండి ప్రారంభం కానున్న హనుమాన్ శోభా యాత్ర ఓల్డ్ పోలీస్ స్టేషన్, సిద్ధప్ప రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్, అంబేద్కర్ చౌరస్తా మీదుగా సిద్ధాంతి హనుమాన్ దేవాలయం వరకు కొనసాగనుంది. ఈ నేపథ్యంలో దారి పొడవునా గట్టి భద్రతా చర్యలు చేపట్టాలని ఇప్పటికే శంషాబాద్ జోన్ డీసీపీ రాజేష్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో డీసీపీ ఆదేశాల మేరకు ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐ సంజీవ ఆధ్వర్యంలో శోభాయాత్ర కొనసాగే దారి పొడవునా గట్టి భద్రతా చర్యలు చేపట్టడానికి ఆర్.జి.ఐ.ఏ పోలీసులు సిద్ధమవుతున్నారు.

## గ్యాస్ కొరతపై ఎల్.బి.నగర్‌లో బీఆర్ఎస్ ఆందోళన








**ఎల్బీనగర్, మార్చి 23 (నగర నిజం):** రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ ఆడుతున్న రాజకీయాల వల్లే గ్యాస్ కొరత పరిస్థితి ఏర్పడిందని ఎల్.బి.నగర్ నియోజకవర్గ సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎల్.బి.నగర్ చౌరస్తా వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సరఫరా ఎక్కడా ఆగలేదని పేర్కొంటుండగా, రాష్ట్ర ప్రభుత్వం సరైన సరఫరా లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయని చెబుతోందని విమర్శించారు. ఈ రెండు ప్రభుత్వాల పరస్పర ఆరోపణల మధ్యలో సామాన్య ప్రజలే తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రోజువారీ జీవనంపై ఆధారపడే ఆటో డ్రైవర్లు, టిఫిన్ సెంటర్ యజమానులు, ఓల్డ్ ఏజ్ హోమ్స్ వంటి వర్గాలు గ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని చెప్పారు. గ్యాస్ కొరతను సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో విక్రయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని, ఇది నిజమైతే పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సరఫరా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, ప్రభుత్వాలు బాధ్యత వహించి వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో గ్యాస్ ధరలను కేవలం రూ.50 మాత్రమే పెంచి, ఎన్నికల అనంతరం డొమెస్టిక్ మరియు కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆరోపించారు. ఎన్నికలు పూర్తయ్యాక మరో రూ.50 పెంచే ప్రణాళిక ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు విటల్ రెడ్డి, పద్మా శ్రీనివాస్ నాయక్, సీనియర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పవన్ యాదవ్, పులి కిరణ్, సంతోష్, నరేష్, డేవిడ్, డివిజన్ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాళ్లు, ఉద్యమకారులు, పలు విభాగాల కమిటీ సభ్యులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ఇంద్రారెడ్డి కాలనీలో నేడు అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన





- శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణం
- విగ్రహ ప్రతిష్టాపనకు భక్తులు భారీగా తరలిరావాలని బండి గోపాల్ యాదవ్ పిలుపు

**రాజేంద్రనగర్, మార్చి 23 (నగరనిజం ప్రతినిధి):** గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ శంషాబాద్ సర్కిల్ పరిధిలోని రాల్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ లో నూతనంగా నిర్మించిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం నాడు స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ నిర్మాణం పనులు పూర్తి కావడంతో మంగళవారం నాడు శ్రీ అభయాంజనేయ స్వామి నూతన విగ్రహాన్ని ప్రతిష్టించబోతున్నట్లు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ప్రకటించారు. విగ్రహ ప్రతిష్టాపనలో భాగంగా మంగళవారం ఉదయం మొదట నవగ్రహాల పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాత ఆలయం ఎదురుగా ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు బండి గోపాల్ యాదవ్ వెల్లడించారు. ధ్వజస్తంభ ప్రతిష్టాపన అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహాన్ని ప్రతిష్టించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాల్లగూడ ఇంద్రారెడ్డి కాలనీ తో పాటు శంషాబాద్ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవాలని బండి గోపాల్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నేపథ్యంలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వివరించారు.

**వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

ఇంద్రారెడ్డి కాలనీలోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయం లో మంగళవారం నాడు తలపెట్టిన స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమానికి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని బండి గోపాల్ యాదవ్ ప్రకటించారు.






## రసాయన శాస్త్రంలో ఎస్.ఆర్.జితేష్ కుమార్‌కు పీహెచ్.డీ



**నగర నిజం మార్చి 23** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.ఆర్.జితేష్ కుమార్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైఫనేటెడ్ విశ్లేషణాత్మక పద్ధతులు, క్యూబీడీ వినియోగించి కోలెసెవెలామ్ హెచ్సీఎల్, బిక్టెగ్రావిర్, ఎల్విటెగ్రావిర్, వోరికోనజోల్ లలో కొత్త మలినాల నిర్ధారణ, ధ్రువీకరణ' చేసి, ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ పరిశోధన వినూత్నమైన, తక్కువ ఖర్చుతో కూడిన, నియంత్రణలకు అనుగుణమైన విశ్లేషణాత్మక పద్ధతులను అభివృద్ధి చేయడంపై దృష్టి సారించినట్టు వెల్లడించారు. ఈ అధ్యయనం, ఉత్పరివర్తన ప్రమాదాలకు సంబంధించిన కీలకమైన భద్రతాపరమైన ఆందోళనలను పరిష్కరిస్తూ, ముఖ్యమైన ఫార్మాస్యూటికల్ మందులలోని నూతన, జన్యువిషపూరిత మలినాలను గుర్తించి, వాటి పరిమాణాన్ని నిర్ధారించడానికి న్యూరాజ-మీూ/మీూ, రాజ-మీూ, ఖఅస +జ-మీూ వంటి అధునాతన సాంకేతిక పద్ధతులతో పాటు, ప్రయోగాల రూపకల్పన (డీవోఈ), రూపకల్పన ద్వారా నాణ్యత (క్యూబీడీ) సూత్రాలను ఉపయోగిస్తుందని వివరించారు. ఈ పరిశోధన, సంక్లిష్ట ఔషధ పదార్థాలలో మలినాల నిర్ధారణ కోసం పటిష్టమైన, ధ్రువీకరించిన పరిష్కారాలను అందిస్తూ, ఔషధ నాణ్యత, భద్రతకు గణనీయంగా దోహదపడుతుందన్నారు. డాక్టర్ జితేష్ కుమార్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి నిర్వహణ

- ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన ఎస్పీ
- సమస్యల పరిష్కారానికి సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ ఆదేశాలు



**నగర నిజం సంగారెడ్డి, మార్చి 23** ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ స్వయంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా, మధ్యవర్తిత్వం అవసరం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## ' ప్రజావాణి ' కి అధిక ప్రాధాన్యత నివ్వాలి



**రంగారెడ్డి ప్రతినిధి, మార్చి 23 ( నగరనిజం ) :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీలకు ప్రాధాన్య తనిస్తూ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (53) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడు తూ... జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమంలో శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సత్వరమే స్పందించి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (53) ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖ 10, ఇతర శాఖలకు 43, మొత్తం 53 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## 24 ఏళ్ల కలయిక ... అవదుల్లేని ఆనందం

- అ "పూర్వ "మధురస్మృతి
- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం
- చదువులమ్మ బడి - అమ్మ ఒడి
- సమ్మేళనంలో పాల్గొన్న 1993-2002 బ్యాచ్ విద్యార్థులు



**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం) :** ఆనాటి జ్ఞాపకాలు ఎప్పటికీ మధురస్మృతులే. యాచారం మండల పరిధిలోని కురిమిద్ద పాఠశాలకు చెందిన 7వ తరగతి 1993- 2002 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు కురిమిద్ద ప్రభుత్వ పాఠశాలలో సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారంతా తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. దేశ, విదేశాల్లో ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో స్థిరపడినవారు ఒక చోట కలుసుకుని పాత జ్ఞాపకాలను తలచుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత స్నేహితులంతా ఒకేచోట చేరడం చాలా సంతోషాన్ని ఇస్తుందని అన్నారు. మానవ జీవితంలో కులమతాలకు అతీతంగా ఉన్నది కేవలం ఒక స్నేహం మాత్రమేనని అన్నారు. జీవితంలో ఎంత ఉన్నత స్థాయిని ఎదిగిన స్నేహాన్ని మాత్రం మరువలేమన్నారు. ఎవరి ఏ కష్టం వచ్చిన తోటి విద్యార్థులకు అండగా నిలబడాలని నిర్ణయం తీసుకున్నారు. తాము కలిసి చదువుకున్న రోజులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి తీపీ గుర్తులను నెమరువేసుకున్నారు. 24 సంవత్సరాల తర్వాత ఇలాంటి వేడుక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు ఒక్కొక్కరూ ఒక్కొక్క రంగంలో సెటిల్ అవ్వడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు తమ జ్ఞాపకాలను తలుచుకుంటూ, స్వీయ చిత్రాలు తీసుకొని సందడిగా, సంతోషంగా ఆడి పాడారు. ఆనాడు గురువులు తమకు బోధించిన బోధనలు సూచించిన మార్గాలు నేర్పిన క్రమశిక్షణనే తమను ప్రస్తుతం సమాజంలో ఇంతటి ఉన్నత స్థానంలో నిలబడగలిగేలా ప్రేరేపించాయనీ ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులను విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. సమ్మేళనంలో ఉపాధ్యాయులు అంజయ్య, రాజశేఖర్, సరస్వతి, మంజుల, చంద్రకళ, పూర్వ విద్యార్థులు కల్లేపల్లి రవీందర్, జాన్, మూలి మహేందర్, కల్లెపల్లి మహేందర్, శ్రీనివాస్, రవి, శ్రీశైలం, సురేష్, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటేకర్ మధుమోహన్



**మహేశ్వరం మార్చి 23, (నగరనిజం) :** రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కంటెకర్ మధుమోహన్ విమర్శించారు. రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు ఆదేశాల మేరకు రాష్ట్ర బిజెపి జనరల్ సెక్రెటరీ తుల్ల వీరేందర్ గౌడ్ తో కలిసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పార్టీ నాయకులు చేపట్టారు. వారిని పోలీసులు అరెస్టు చేసి నగరంలోని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొంగ హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి రెండు సంవత్సరాలు అయినప్పటికీ హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి పార్టీ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడితే పార్టీ నేతలను అరెస్టు చేయడం దుర్మార్గమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు భారీగా పాల్గొన్నారు.

## లక్ష్ బ్లూబెల్స్ పాఠశాలలో ఘనంగా రోబోటిక్స్ ఎక్స్‌పో




**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం ) :** తుర్కయంజాల్‌లోని లక్ష్ బ్లూబెల్స్ హైస్కూల్‌లో సోమవారం 'రోబోటిక్స్ ఎక్స్‌పో 2026' కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. శ్రీ చైతన్య ఇన్ఫినిటీ లెర్న్ మరియు యుగ్‌మైండ్స్ సహకారంతో జరిగిన ఈ ప్రదర్శనలో విద్యార్థులు తమ సొంత చేతులతో తయారు చేసిన వినూత్న రోబోటిక్ నమూనాలను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంకేతిక పరిజ్ఞానం మరియు వారు ప్రాజెక్టులను వివరించిన తీరు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి రాంబాబు మాట్లాడుతూ.. విద్యార్థుల్లో శాస్త్ర సాంకేతికతపై ఆసక్తిని పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పిల్లల ప్రతిభను చూసి తల్లిదండ్రులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

- హామీలను ఎండగట్టడానికే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించాం.
- మండల బిజెపి అధ్యక్షుడు తెలగమల యాదిష్.



**మహేశ్వరం మార్చి 23, (నగరనిజం) :** అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షుడు తెలగమల యాదిష్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు పిలుపుమేరకు సోమవారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. నిరసన కార్యక్రమం చేపట్టిన బిజెపి నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను ఎండగట్ట డానికే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ప్రజాస్వామ్య బద్ధంగా నిరసన తెలుపుతున్న మహేశ్వరం మండల బిజెపి నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రజాస్వామ్య గొంతులను నొక్కడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరయడం దారుణమని వారు ఎద్దేవా చేశారు. ప్రభుత్వాలు ఎన్ని అరెస్టులు చేసినా ప్రజల పక్షాన బిజెపి పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుండే వెంకటేష్, బిజెపి రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యూచర్ సిటీ కోసం పేదల భూములు తీసుకోవద్దు

- పర్యావరణ వేత్త కవుల సరస్వతీ



**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం ) :** ఫ్యూచర్ సిటీ కోసం పేదల భూములు తీసుకోవద్దని పర్యావరణ వేత్త కవుల సరస్వతీ అన్నారు. ఫ్యూచర్ సిటీకి బలవంతపు భూసేకరణ నిలిపివేయాలని, రైతుల పేర్లు ఆన్లైన్ లో నమోదు చేయాలని కోరుతూ యాచారం మండలం మర్లకుంట తండాలో రైతులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష సోమవారానికి ఏడో రోజుకు చేరుకుంది. ఈ రిలే నిరాహారదీక్షకు పర్యావరణ వేత్త కవుల సరస్వతీ రైతులకు మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు లంబాడి గిరిజనుల భూములు తీసుకోవడం అన్యాయమన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం 200 ఎకరాల పట్టా భూములు బలవంతంగా రైతుల నుండి లాక్కోవడం చట్ట విరుద్ధం అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఫార్మా రైతులకు న్యాయం చేస్తామని చెప్పి, నేడు అధికారంలోకి రాగానే మాట మారుస్తోందన్నారు. రైతులను మోసం చేసిన ప్రభుత్వాలు నిలబడిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. ఆన్లైన్ లో తొలగించిన రైతుల పేర్లు తిరిగి నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రైతుల పక్షాన ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రిలే నిరాహారదీక్షలో మైదాన ప్రాంతం సేవాళాల్ సేనా అధ్యక్షులు రఘురాం రాథోడ్, నేనావత్ శ్రీకాంత్, లంబాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రలో సొమ్మసిల్లి పడిపోయిన మస్కు అరుణ



**ఇబ్రహీంపట్నం, మార్చి 23 ( నగరనిజం ) :** ప్రజా సమస్యల పరిష్కారానికై సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఇబ్రహీంపట్నం నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించిన పాదయాత్రలో మాజీ ఎమ్మెల్యే మస్కు నర్సింహ సతీమణి మస్కు అరుణ కలెక్టరేట్ సమీపంలో సొమ్మసిల్లి కిందపడిపోయారు. ఆమెను ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ ఆస్పత్రిలో చేర్చి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఐ(ఎం) పార్టీ చేపట్టిన పాదయాత్ర ప్రజల హృదయాలను ఆకట్టుకుంది. పాదయాత్రలో భాగంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మస్కు అరుణ ఎర్రటి ఎండలో నడుచుకుంటూ ఇబ్రహీంపట్నం నుండి రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వరకు నడిచింది. ప్రజా పోరాటాల్లో, ప్రజల సమస్యల పరిష్కారానికి, పేద ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న మస్కు అరుణను పలువురు అభినందిస్తున్నారు. ఆమెను సీపీఎం నాయకులు పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఆరా తీశారు. ఆమె ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ఆస్పత్రి వైద్యులు తెలిపారు.

# గ్యాస్ కొరతపై ఎల్.బి.నగర్‌లో భారస ధర్నా

# కేంద్ర, రాష్ట్రాలపై తీవ్ర విమర్శలు





**ఎల్.బి.నగర్, మార్చి 23 (నగర నిజం):** రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం ఒకరిపై ఒకరు నెపం వేసుకుంటూ ఆడుతున్న “దొంగనాటకాల” కారణంగానే గ్యాస్ కొరత పరిస్థితి ఏర్పడిందని ఎల్.బి.నగర్ నియోజక వర్గానికి చెందిన సీనియర్ భారస నాయకులు తీవ్రంగా ఆరోపించారు. ఈ నేపథ్యంలో ఎల్.బి.నగర్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు భారస నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం “గ్యాస్ సరఫరా ఎక్కడా ఆగలేదు, అన్నీ సక్రమంగా జరుగుతున్నాయి” అని చెబుతుండగా, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం “కేంద్రం నుంచి సరైన సరఫరా లేకపోవడం వల్లే సమస్యలు వస్తున్నాయి” అని ఆరోపిస్తోందని తెలిపారు. ఈ పరస్పర ఆరోపణల మధ్య సామాన్య ప్రజలే తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లు, టిఫిన్ సెంటర్ యజమానులు, వృద్ధాశ్రమాలు వంటి వర్గాలు గ్యాస్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. ఇదే సమయంలో గ్యాస్ కొరతను కృత్రిమంగా సృష్టించి బ్లాక్ మార్కెట్‌లో అమ్ముతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని, ఇది నిజమైతే అత్యంత అన్యాయమని అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని సరఫరా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావాలని, సమస్యను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని డిమాండ్ చేశారు. ఇదే సమయంలో ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో గ్యాస్ ధరలను కేవలం రూ.50 మాత్రమే పెంచారని, ఎన్నికలు పూర్తయిన వెంటనే డొమెస్టిక్ మరియు కమర్షియల్ గ్యాస్ ధరలను భారీగా పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం ఉందని ఆరోపించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరుగుతున్న ఈ రాజకీయ పోరులో సామాన్య ప్రజలే నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, చెరుకు సంగీత ప్రశాంత్ గౌడ్, జిట్టా రాజశేఖర్ రెడ్డి, పద్మ శ్రీనివాస్ నాయక్, సామ తిరుమల రెడ్డి, భవాని ప్రవీణ్ కుమార్, జిన్నారం విఠల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆనంతుల రాజిరెడ్డి, యువజన అధ్యక్షుడు రవిముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు రంగేశ్వరి నాయుడు, డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, సత్యంచారి, వరప్రసాద్ రెడ్డి, లింగాల రాహుల్ గౌడ్, చింతల రవికుమార్, శ్రీధర్ గౌడ్, రాజిరెడ్డి, జక్కిడి మల్లారెడ్డి, చిరంజీవి, శ్రీశైలం



యాదవ్, రోజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మహిళల సాధికారతకు వేదికగా సీవా

# ఉగాది, వార్షికోత్సవ సంబరాలు

**కుత్బుల్లాపూర్, మార్చి 23 (నగర నిజం ప్రతినిధి):** మహిళల సామాజికఆర్థిక సాధికారత సంఘం (సీవా) ఆధ్వర్యంలో ఉగాది పండుగతో పాటు వార్షికోత్సవ వేడుకలు రెండు రోజుల పాటు ఉత్సాహభరిత వాతావరణం లో ఘనంగా నిర్వహించబడ్డాయి. మార్చి 21, 22 తేదీలలో ఉదయం నుంచి రాత్రి వరకు కొనసాగిన ఈ కార్యక్రమాలు మహిళల చురుకైన భాగస్వామ్యంతో విజయవంతంగా సాగాయి. ఈ వేడుకలను సీవా వ్యవస్థాపకురాలు పారా జ్యోతి ఆధ్వర్యంలో, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నంది అవార్డు గ్రహీత రామ్‌కీ గరిగపాటి హాజరై కార్యక్రమాన్ని శోభాయ మానం చేశారు. ఇతర అతిథులుగా నాగు, డాక్టర్ హరి నారాయణ, టి. రామకృష్ణ, నాగరాజు, కుసుమ భోగరాజు, డాక్టర్ సీత సోమరా, జి. రవికుమార్, డాక్టర్ మెడిది వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పాటలు, నృత్యాలు, నాటికల ద్వారా మహిళలు, బాలబాలికలు తమ ప్రతిభను ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమం అంతటా ఉత్సాహ భరిత వాతావరణం నెలకొని, సాంస్కృతిక ప్రదర్శనలను ప్రేక్షకులు ఆసక్తిగా వీక్షించారు. అదేవిధంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లలో హస్తకళా వస్తువులు, గృహ వినియోగ ఉత్పత్తులు ప్రదర్శించబడి సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ స్టాళ్లు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించడంలో ఉపయోగపడ్డాయి. ప్రజల



ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్వహించిన వైద్య శిబిరం కూడా మంచి స్పందన పొందింది. మహిళలు, వృద్ధులు ఆరోగ్య పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు. వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన మహిళలను ఈ సందర్భంగా సత్కరించి పురస్కారాలు అందజేశారు. తమ కృషితో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్న మహిళలను గౌరవించడం ద్వారా సంఘం వారి సేవలను గుర్తించింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ మహిళల సామాజిక, ఆర్థిక అభివృద్ధి సమాజ పురోగతికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సమృద్ధి సాధించి కుటుంబానికి, సమాజానికి తోడ్పడే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సంఘం చేపడుతున్న కార్యక్రమాలు మహిళల సాధికారతకు దోహదపడుతున్నాయని అభినందించారు. ఈ వేడుకలు మహిళలలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా వారి ప్రతిభను వెలికితీసే వేదికగా నిలిచాయని పాల్గొన్న వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు సంఘం ప్రతినిధులు సంకల్పం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో జి. ప్రియాంక (ప్రోగ్రామ్ డైరెక్టర్), కె. దుర్గా దేవి (ప్రోగ్రామ్ కోఆర్డినేటర్), కరే నీరజ, సి. లక్ష్మీ శారద తదితరులు కీలక పాత్ర పోషించారు.





Edited & printed and owner,publisher Yela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor Yela purushotham.(H.O) : plot no:31,H-No 1-13,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE